సంపుటి :02 సంచిక :231 పేజీలు :06

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 13, సెప్టెంబర్ 2025

## వరద బాధితులకు అండగా ప్రభుత్వం



- వరదలపై రాజకీయాలు సిగ్గుచేటు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

04

## ఎంజీఎం ఆస్పత్రిలో విజిలెన్స్ తనిఖీలు

- ఆరోగ్యశ్రీ నిధుల అవకతవకలపై సుదీర్ఘ విచారణ
- శస్త్రచికిత్సల రికార్డుల ఆధారంగా సోదాలు

02





# దూది విక్రయాలపై ఆంక్షల కత్తి

'నేను మూడెకరాల్లో పత్తి పండించాను. ఎకరాకు 9 క్వింటాళ్ల చొప్పున దిగుబడి 27 క్వింటాళ్లు వచ్చింది. కానీ, కపాస్ యాప్ నిబంధనల ప్రకారం ఎకరానికి 7 క్వింటాళ్లు మాత్రమే సీసీసీ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించే అవకాశం ఉంది. నాకు మిగిలిన 6 క్వింటాళ్ల పత్తిని ఎలా విక్రయించాలో తెలియడం లేదు' అని వరంగల్ జిల్లా దుగ్గొండ మండలకేంద్రానికి చెందిన సారయ్య ఆందోళన వ్యక్త చేస్తున్నాడు.

'నాకు కపాస్ యాప్ అంటే ఏమిటో తెలియదు. నేను అక్షరం ముక్క చదువుకోలేదు. నా వద్ద సెల్ కూడా లేదు. అలాంటప్పుడు నేను ఫోన్‌లో ఎలా పత్తి విక్రయించాలని కోరగలను. నేను రెండకరాల్లో పత్తి పండించాను. నేను కౌలు రైతును. పాస్ బుక్ యజమాని వద్ద ఉంది. నేను ఎలా పత్తిని అమ్ముకోవాలో తెలియదు. వ్యవసాయశాఖ నుంచి ఎలాంటి మార్గదర్శకాలు లేవు' మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన సెట్యా నాయక్ వాపోతున్నాడు.

...ఇలా ఉమ్మ డి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), కాపాస్ యాప్ నిబంధనలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ము కోలేకపోతున్నారు. ఈ సారి ప్రకృతి వైపరీత్యాల వల్ల తక్కువ దిగుబడి వచ్చిందని, ప్రభుత్వం నుంచి ఎకరాకు 7 క్వింటాళ్లే కొనాలనే ఆదేశాలున్నాయని అధికారులు చెప్తుండటం గమనార్హం.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- కొరకరాని కొయ్యలా కపాస్ యాప్ నిబంధనలు
- ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల విక్రయ పరిమితి
- గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు
- సీసీఐ, కాపాస్ నిబంధనలకు తాళలేక తక్కువ ధరకు విక్రయం
- ప్రభుత్వ పరిధిలో కేవలం వెయ్యి క్వింటాళ్ల కొనుగోళ్లు
- ప్రైవేటు వ్యాపారులు మాత్రం 4 వేల క్వింటాళ్లు కొన్నారు..


02

## రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి బోల్తా పడిన కారు

అక్కడికక్కడే ఇద్దరు మృతి

03



## భూసేకరణలో జాప్యం ఉండొద్దు

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కలెక్టర్ తో కలిసి మామునూర్ ఎయిర్ పోర్టు రన్ వే విస్తరణ భూసేకరణ పరిశీలన

02






## మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరణ



- సినీస్టార్ నాగార్జున కీలక నిర్ణయం
- రెండు వర్గాల మధ్య సమసిన సమస్య

02


ఆఫీసర్ ఆన్ అక్రమాల డ్యూటీ

కాసుల కోసం జూనియర్ అసిస్టెంట్ బరితెగింపు



- సబ్ రిజిస్ట్రార్ సెలవులో ఉండగా ఉల్లంఘనలు
- 15 నాన్ లేఅవుట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్
- అధికూడా నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల నంబర్లతో..
- యజమాని ఎవరో తెలియకుండా రిజిస్ట్రేషన్
- మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల చోద్యం
- స్లాట్ బుకింగ్ లేకుండానూ ఐదు రిజిస్ట్రేషన్లు
- రాత్రి ఎనిమిది గంటల వరకు పని చేసిన ఆఫీస్

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

02

దర్బార్ 06 Nov 2025 - Page 1 https://www.aksharadarbar.com/epaper/clip/19703

## 'అక్రమాల' ఆఫీసర్‌పై చర్యలేవీ ?

- నిబంధనలు ఉల్లంఘనలపై అంతేనా?
- ఆరు ఇండ్లు, 15 నాన్ లేఅవుట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్
- బాగోతం బయటకు వచ్చి పదిరోజులవుతున్నా స్పందన కరువు
- చర్చనీయమైన రిజిస్ట్రేషన్ శాఖ తీరు

05

# భూసేకరణలో జాప్యం ఉండొద్దు

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కలెక్టర్ తో కలిసి మామునూర్ ఎయిర్ పోర్టు రన్ వే విస్తరణ భూసేకరణ పనుల పరిశీలన

అక్షరదర్బార్, వరంగల్: ఓరుగల్లు ప్రజల విమానాశ్రయం కల త్వరలోనే నెరవేరబోతతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలసి మామునూర్ ఎయిర్ రన్ వే విస్తరణ పనులను పరిశీలించారు. సమర్థ నిర్వహణకు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నక్కలపల్లి చెరువు, గాడిపల్లి చెరువులతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుత వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మామునూరు ఎయిర్పోర్ట్ భూ సేకరణకు సంబంధించిన పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం అధికారులు మ్యాప్ ద్వారా రన్ వే విస్తరణ పనులను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విమనాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్కు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ను రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ రాజేందర్, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ అహ్మద్, ఏఈ రాజశేఖర్, సర్వేయర్ రజిత తదితరులు పాల్గొన్నారు.







# దూది విక్రయాలపై ఆంక్షల కత్తి

- కొరకరాని కొయ్యలా కపాస్ యాప్ నిబంధనలు
- ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల విక్రయ పరిమితి
- గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు
- సీసీఐ, కాపాస్ నిబంధనలకు తాళలేక తక్కువ ధరకు విక్రయం
- ప్రభుత్వ పరిధిలో కేవలం వెయ్యి క్వింటాళ్ల కొనుగోళ్లు
- ప్రైవేటు వ్యాపారులు మాత్రం 4 వేల క్వింటాళ్లు కొన్నారు..

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: ఉమ్మడి జిల్లాకు చెందిన పత్తి రైతులు తాము పండించిన పంటను అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసే బాధ్యత కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తీసుకువస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పత్తిలో తేమ శాతం 8–12% మధ్య ఉంటేనే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతులకు అడ్డంకిగా మారుతున్నది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చేలల్లో పత్తి తడిసింది. దీంతో రైతులు పండించిన పత్తిలో సుమారు 17% వరకు తేమ ఉంటున్నది. దీంతో నిబంధనల ప్రకారం తేమ లేదని సీసీఐ అధికారులు పంట కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి ఇప్పటివరకు కేవలం వెయ్యి క్వింటాళ్ల పంట మాత్రమే కొనుగోలు అయిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితులన్నీ ప్రైవేటు వ్యాపారులు, దళారులకు అదనుగా మారింది. రైతులు గత్యంతరం లేక వారికి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. అలా ఇప్పటివరకు సుమారు 4 వేల క్వింటాళ్ల వరకు పత్తి ప్రైవేటు వ్యాపారుల పరమైంది.

### - చుక్కలు చూపిస్తున్న 'కాపాస్' యాప్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొరకరాని కొయ్యగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ నిబంధనల ప్రకారం సీసీఐ అధికారులకు ఒక్కో రైతు ఒక ఎకరంలో పండించిన పత్తిని కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలనే మార్గదర్శకాలు వచ్చాయి. దీంతో ఎక్కువ పండించిన రైతు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రైతు లు ముందుగానే తమ స్మార్ట్ఫోన్లలో కాపాస్ అనే యాప్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలనే నిబంధనలు కూడా అడ్డంకిగా మారింది. యాప్ ద్వారా పత్తి విక్రయించుకునేందుకు రైతులు ఇబ్బందిపడుతున్నారు. అలాగే తేమశాతం నిబంధన కూడా మరో అడ్డంకి. ఇలాంటి పరిస్థితుల్లో, సీసీఐ అధికారులు తేమ శాతం నిబంధనలో 2% వరకు సడలింపునిచ్చి, కొనుగోళ్లు వేగవంతం చేస్తేనే తాము నష్టాల నుంచి బయటపడతామని రైతులు వేడుకుంటున్నారు.

### - విక్రయాలపై తీవ్రమైన ఆంక్షలు

కొత్త నిబంధన ప్రకారం రైతులు తమ ఉమ్మడి జిల్లా పరిధిలోనే పత్తి పంటను విక్రయించుకోవాల్సి వస్తున్నది. సాధారణంగా ఇక్కడి రైతులు తమ అవసరాలను బట్టి కరీంనగర్, ఖమ్మం తదితర జిల్లాల్లో పత్తి అమ్ము కునేవారు. కొత్త నిబంధనలు రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయి. ముఖ్యంగా పక్క జిల్లాలకు సరిహద్దులుగా ఉన్న మండలాలకు చెందిన రైతులకు మరింత ఎక్కువ సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే ఖమ్మం జిల్లాలో 4 లక్షల బేల్ సామర్థ్యం ఉన్న జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. వరంగల్లో 10 లక్షల బేల్ సామర్థ్యం ఉన్న 56 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఖమ్మంలో జిన్నింగ్ మిల్లులు ఫుల్ అయితే సీసీఐ కొనుగోళ్లపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో కొనుగోళ్లు నిలిచిపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని జిన్నింగ్ మిల్లర్లు పేర్కొంటున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పత్తిని తమకు నచ్చిన చోట అమ్ముకునే స్వేచ్ఛ లేకుండా పోతోందని అన్నదాతలు వాపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ నిబంధనలను సడలించాలని, తాము పండించిన స్వేచ్ఛగా అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని కోరుతున్నారు.

# వరదలను తట్టుకునేలా కార్యాచరణ

- నగర మేయర్ గుండు సుధారాణి

అక్షరదర్బార్, హనుమకొండ: భవిష్యత్ లో వరదలను తట్టుకునేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. గురువారం హన్మకొండ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డులోని నందిహిల్స్ కాలనీ ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి సందర్శించారు. పై నుండి వచ్చే వర్షపు నీరు కాలనీ లలోకి చేరడం వల్ల కలిగే ఇబ్బందులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా నగరంలో భవిష్యత్లో అకాల వర్షాల ప్రభావం వల్ల వరద నష్టాలు సంభవించకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, బల్దియా ఎస్ఈ సత్యనారాయణ, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ తో పాటు మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, స్థానికులు జగన్ మోహన్ రెడ్డి, ఎల్ వి సుబ్బరాజు, పొగాకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గొంది జగన్, పసునూటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంజీఎం ఆస్పత్రిలో విజిలెన్స్ తనిఖీలు

- ఆరోగ్యశ్రీ నిధుల అవకతవకలపై సుదీర్ఘ విచారణ
- శస్త్రచికిత్సల రికార్డుల ఆధారంగా సోదాలు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ నగరంలోని ఎంజీఎం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ నిధులు అవకతవకలపై వచ్చిన ఆరోపణలపై గురువారం విజిలెన్స్ డీఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆ విభాగం అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ సభ్యులు ఎంజీఎం చేరుకొని రికార్డులను పరిశీలించారు. ఎంజీఎం ఆసుపత్రిలో 2021– 24 వరకు ఆరోగ్యశ్రీ ద్వారా చేసిన ఆపరేషన్లు వచ్చిన నిధుల వివరాలను రికార్డుల ఆధారంగా విచారణ చేపట్టారు. ఈ నిధులు అవసరమైన పనులకు కాకుండా అనవసరమైన పనులకు వెచ్చించినట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సోదా సాగింది. నాలుగేళ్ల కాలంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కి సంబంధించి 30 కోట్లకు పైగా నిధులు ఆసుపత్రికి వచ్చాయి. నిధుల ఖర్చు విషయంలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదు రావడంతో ఆధ్వర్యంలో ఈ తనిఖీలను చేశారు. విజిలెన్స్ తనిఖీలు వాస్తవమేనని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరణ

- సినీస్టార్ నాగార్జున కీలక నిర్ణయం
- రెండు వర్గాల మధ్య సమసిన సమస్య

అక్షరదర్బార్, హైదరాబాద్: తమ కుటుంబంపై రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ గతంలో సినీ స్టార్ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించి రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో నాగార్జున కుటుంబం వాయిదాలకు సైతం హాజరైంది. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రి సురేఖ బుధవారం నాగార్జున కుటుంబానికి సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు తెలిపారు. తాను ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె బహిరంగ క్షమాపణలను పరిగణనలోకి తీసుకున్న నాగార్జున, తమకు న్యాయం జరిగిందని భావించి.. క్రిమినల్ దావా పిటిషన్ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు. అనకున్నట్లు గానే కేసును ఉప సంహరించుకున్నారు. దీంతో నటుడు నాగార్జున, మంత్రి కొండా సురేఖ మధ్య కొనసాగుతున్న న్యాయపరమైన వివాదానికి తెరపడినట్లయింది.

# ఆత్మకూరులో రోడ్డు ప్రమాదం

## స్పాట్ లోనే ఇద్దరు మృతి



అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల పరిధిలో బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆత్మకూరు–కొత్తగట్టు రోడ్డుపై కారు అదుపు తప్పి బోల్తా పడటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బొంపల్లి కిషన్ రావు, రేగొండ మండలం రాపాకపల్లి గ్రామానికి చెందిన పార్శ సంపత్‌గా గుర్తించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి, రేగొండ, చిట్యాల మండలాల్లో గురువారం ఎమ్మెల్యే పర్యటించి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, రేగొండ రైతు వేదిక, చిట్యాల రైతు వేదికల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో మొత్తం 100 మంది లబ్ధిదారులకు రూ.30,94,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ ఫండ్ ఆశ్రయంగా నిలుస్తోంది," అన్నారు.



# రైతులకు నష్టం చేస్తే చర్యలే

## –ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



అక్షర దర్బార్, భూపాలపల్లి : "దొడ్డిదారిన రైతులను ముంచే ఆలోచన ఎవరికైనా ఉంటే, కఠిన చర్యలు తప్పవు" అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డీఆర్డీఓ, రవాణా తదితర శాఖలతో ఖరీఫ్ 2025–26 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. కొనుగోలు అనంతరం రైతులకు ట్రక్ షీట్ తక్షణం ఇవ్వాలని, ధాన్యం విక్రయం తర్వాత రైతులకు ఎలాంటి బాధ్యత ఉండదని, అది కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జి బాధ్యత అని పేర్కొన్నారు. "తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు. రవాణా సక్రమంగా జరగకపోతే లైసెన్సులు రద్దు చేస్తాం," అని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లు రైతుల పక్షాన నిలవాలని, వ్యాపార దృష్టితో కాకుండా రైతు సంక్షేమ దృష్టితో వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సూచించారు. గతంలో ఎదురైన రవాణా సమస్యలు పునరావృతం కాకుండా ఐదుగురు కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. "రవాణాకు అడ్డంకులు కల్పిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

### రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

రైతులు పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. మంజూరునగర్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, ప్రైవేటు దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

## ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్

అక్షర దర్బార్, పరకాల: బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణ బస్టాండ్ వద్ద రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు జరిగిన బీసీ ధర్మ పోరాట దీక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.దీక్షకు పద్మశాలి సంఘం నాయకుడు పోరండ్ల సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ నాయకులు సోదా రామకృష్ణ, మడికొండ శ్రీనులు ప్రారంభించారు. బీసీలకు మద్దతుగా పరకాల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షను బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస చారి నిమ్మరసం ఇచ్చి ముగింపజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, కోడెల శ్రీనివాస్, మడికొండ సంపత్ కుమార్, సయ్యద్ మక్సుద్, దండ్రే శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## – VCK యూత్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్

అక్షర దర్బార్, చిట్యాల : రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విముక్త చిరుతల పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి



అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి : మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందని ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్ తెలిపారు. గురువారం నవభారతి మండల సమైక్య ములుగు ఆధ్వర్యంలో గ్రామ సంఘం ప్రతినిధులకు, వీవో ఏలకు ఉల్లాస్ శిక్షణ (అమ్మకు అక్షరమాల) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ డీపీఎం భవాని మాట్లాడుతూ మహిళలు మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. గ్రామస్థాయిలో వాలంటీర్ల ద్వారా సంఘ సభ్యులకు శిక్షణ ఇచ్చి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో ములుగు మండలం ఏపీఎం శ్రీనివాస్, సీసీలు విజయ, విజయలక్ష్మి మండల సమైక్య సిబ్బంది కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానంతో మానసిక ప్రశాంతత

## –గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు

అక్షర దర్బార్, నర్సంపేట : నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతతను పొందవచ్చని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. గురువారం నర్సంపేటలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేసిన ధ్యాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ధ్యాన సాధన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. "ధ్యానం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా ప్రశాంతమైన మనసుతో సుఖమైన జీవితాన్ని గడపవచ్చు" అన్నారు. కార్యక్రమంలో యోగాచార్యులు సదానందం బాపూజీ, గీతాంజలి హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్, ఇన్‌చార్జ్ రాధ మేడం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంతోష్ కుమార్ నివాళి



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ తండ్రి గాజుల యాదయ్య ప్రథమ వర్ధంతి గురువారం పరకాల పట్టణంలోని వారి నివాసంలో నిర్వహించగా గాజుల యాదయ్య చిత్రపటానికి పరకాల పట్టణ ప్రముఖ వైద్యుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## చిట్యాలలో ధర్నా..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో గురువారం ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల చిట్యాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి. రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ .. హనుమకొండ పట్టణంలోని డిజి స్కెల్ స్కూల్లో జరిగిన ఘటన పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పీడీఎస్ యూ విద్యార్థి సంఘ సభ్యులు ఆ పాఠశాల వద్ద చందా వసూళ్ల పేరుతో దౌర్జన్యానికి పాల్పడి, పాఠశాల కరస్పాండెంట్ పై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్, టేకుమట్ల మండలం నుండి జిల్లా ఈసీ సభ్యుడు మియాపూర్ హరీష్, జిల్లా సభ్యులు గొల్ల సతీష్ కుమార్, బండి సంపత్ కుమార్, శ్రీధర్, మొగుళ్లపల్లి మండలం నుండి శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, చెన్నారావుపేట : చెన్నారావుపేట మండలం లోని చెరువుకొమ్ము తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య కొమ్మాలు–లలిత దంపతుల కుమారుడు గణేష్–గీత వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ యాదవ్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల నాయకులు బోడ బద్దు నాయక్, మండల ఉపాధ్యక్షుడు బానోత్ గణేష్, భూక్య కీమా నాయక్, మండల యూత్ అధ్యక్షుడు మంచోజు మనోజ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, కందికొండ విజయ్, భాషబోయిన సాంబయ్య, రామలింగం, భూక్య ఉప్పు స్వామి, కీర్య నాయక్, లచ్చిరాం, రమేష్, గుగులోతు వీరన్న, బోడ సాగర్, కర్రి శ్రీను పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటీ మాజీ వార్డు సభ్యురాలు నాగిశెట్టి పద్మ ప్రసాద్ గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన లక్క సారమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో లక్క సారమ్మ గురువారం మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పద్మ ప్రసాద్, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, వలుస సత్యం, డా. హరి బాబు, ఎదరబోయిన నవీన్, మూస్కు రాజేందర్, పసునూరి రమేష్, పస్తం ఎల్లాస్వామి, ఆరేపల్లి కిరణ్, బద్రు నాయక్, గ్యార శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్లో నైన్ పాక విద్యార్థుల ప్రతిభ



అక్షర దర్బార్, చిట్యాల : భూపాలపల్లి డివిజన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన "వేస్ట్ టు వెల్త్" ఎగ్జిబిషన్లో నైన్పాక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పి. భరత్, పి. కార్తీక్ ద్వితీయ బహుమతిని సాధించారు. వారిని గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ గారు, గైడ్ టీచర్ పల్లవి మేడం, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ – "ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త, పనికిరాని ఎలక్ట్రిక్ వస్తువులను సృజనాత్మకంగా ఉపయోగించి కొత్త వస్తువులు తయారు చేయవచ్చని నైన్పాక విద్యార్థులు నిరూపించారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత, ప్రవీణ్ కుమార్, రఘు, రాజయ్య, ప్రసాద్, నాగరాజు, విజయవర్ధన్ రెడ్డి, కోటేశ్వరరావు, రఘునాథ్, శ్రీనివాస్, సీఆర్పీ తిరుపతి, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

–మంత్రి సీతక్క



అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి : ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లాలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మరియు టీఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన కార్యక్రమం మంత్రి సీతక్క చేతుల మీదుగా భూమిపూజతో ప్రారంభమైంది. కార్యక్రమానికి అధ్యక్షత టీజీఓ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎం. సంపత్ రావు వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టీజీవో, టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం జిల్లా పరిపాలన నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఏ. సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు, కార్యదర్శి చైతన్య, డిజిఓ యూనియన్ సెక్రటరీ కందుల జీవన్ కుమార్, నాయకులు దీప, రాజేష్ గౌడ్, ఆసనాల శ్రీనివాస్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ట్రైనీ ఐఏఎస్ల స్టడీ టూర్


### సిటిజన్ గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థపై మున్సిపల్ అధికారుల ప్రెజెంటేషన్



అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి పురపాలక సంఘ కార్యాలయాన్ని నూతనంగా నియమితులైన 12 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు గురువారం సందర్శించారు. స్టడీ టూర్లో భాగంగా జరిగిన ఈ పర్యటనలో, మున్సిపల్ అధికారులు ట్రైనీలకు సిటిజన్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ వ్యవస్థపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్లు మున్సిపల్ సేవలు, పౌర సమస్యల పరిష్కారం, పట్టణాభివృద్ధి విధానాలపై అధికారులను ప్రశ్నించి వివరణలు తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు పట్టణంలో అమలు చేస్తున్న డిజిటల్ సర్వీసులు, పౌర ఫిర్యాదు పరిష్కార విధానాలు, పారదర్శకత చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మరియు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి ఎల్. విజయలక్ష్మి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి. సునీల్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ బి. రజనీకర్, టెక్నికల్ ఆఫీసర్ బి. మానస, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వై. అశోక్ కుమార్, ఇన్చార్జి మేనేజర్ సుభాష్, టిపిబిఒ దేవేందర్ రెడ్డి, సిస్టమ్ మేనేజర్ జి. విష్ణు వర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ కాలనీలో వెలుగులు

- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్
- వార్త కథనానికి స్పందించిన అధికారులు



అక్షర దర్బార్, నల్లబెల్లి: చీకటిలో మగ్గుతున్న నల్లబెల్లి మండల కేంద్రంలోని సర్దార్ వల్లభ భాయి పటేల్ కాలనీ ఇప్పుడు వెలుగుల మయంగా మారింది. ఇటీవల 'అక్షర దర్బార్'లో ప్రచురితమైన "నల్లబెల్లిలో అంధకారం" వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. వీధి దీపాలు వెలగకపోవడంపై వచ్చిన నివేదికతో మేల్కొన్న విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే చర్యలు తీసుకొని కాలనీలోని అన్ని వీధిదీపాలను మరమ్మతులు చేసి వెలిగించారు. వెలుగులు అందించడంలో చురుకుగా వ్యవహరించిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# స్కాలర్ షిప్ లు విద్యార్థుల హక్కు

### ఏబీవీపీ ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి : స్కాలర్షిప్లు ప్రభుత్వ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు అని ఏబీవీపీ ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏబివిపి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "ఎన్నికలకు ముందు రూ.8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా ఒక్క రూపాయిలు కూడా విడుదల కాలేదు. విద్యాశాఖకు మంత్రి లేకుండా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చూస్తానని చెబుతున్నా, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది," అని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల సంక్షేమ హాస్టళ్లలో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిక సాయిరాం, ఉప్పల శ్రీతన్, రోహిత్, శిరీష్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- వరదలపై రాజకీయాలు సిగ్గుచేటు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ : వరద బాధితులకు రాష్ట్రప్రభుత్వం నిలిచిందని, ఇండ్లు కోల్పోయిన వారికి సాయం అందించిందని, అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ డీసీసీ కార్యాలయంలో గురువారం ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం సత్వరం ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. హనుమకొండ, వరంగల్ కు కలిపి మొత్తం రూ.12.08 కోట్ల వరద సాయం మంజూరైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో కాదని, ఆదుకుని ప్రజలకు అండగా నిలిచిందన్నారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వ పాల్గొన్నారు.







# 'అక్రమాల' ఆఫీసర్‌పై చర్యలేవీ?

- నిబంధనలు ఉల్లంఘనలపై అంతేనా?
- ఆరు ఇండ్లు, 15 నాన్ లేఅవుట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్
- బాగోతం బయటకు వచ్చి పదిరోజులవుతున్నా స్పందన కరువు
- చర్చనీయమైన రిజిస్ట్రేషన్ శాఖ తీరు

అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి సబ్– రిజిస్ట్రార్ కిషన్ నాయక్ ఈనెల 2, 3, 4 తేదీల్లో సెలవులపై వెళ్లగా కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కపిల్ దేవ్ ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల గ్రామంలోని ఆరు ఇండ్లు,15 నాన్ లేఅవుట్ ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం బయటపడి మీడియాలో అనేక కథనాలు ప్రచురితమయ్యాయి. భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ 21 అక్రమ రిజిస్ట్రేషన్లు చేయడంపై ఈనెల 6న 'అక్షరదర్బార్' పత్రికలో 'ఆఫీసర్ ఆన్ అక్రమాల డ్యూటీ' శీర్షికన కథనమూ ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన రిజిస్ట్రేషన్ శాఖ ఉన్తాధ◌ికారులు సదరు జూనియర్ అసిస్టెంట్ కపిల్ ను జనగామ జిల్లా కొడకండ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై పంపారు. అలాగే సదరు జూనియర్ అసిస్టెంట్ అక్రమాలపై భీమదేవరపల్లి సబ్‌రిజిస్ట్రార్ ను విచారణకు ఆదేశించారు. 1, 3, 4 తేదీల్లో భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కపిల్ చేసిన రిజిస్ట్రేషన్లు, ఆయన 15 నాన్ లేఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారని, ఒక డాక్యుమెంట్ లోని భూమిని భాగాలుగా చేసి వాటికి ప్లాట్ నెంబర్ కూడా వేసి రిజిస్ట్రేషన్ చేశారని, యజమాని పేరు లేకపోయినా ఆన్ లైన్ లో 'ది హోల్డర్' తో ఉన్న ఆరు ఇండ్లనూ రిజిస్ట్రేషన్ చేశారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ అసిస్టెంట్ 21 రిజిస్ట్రేషన్లు అక్రమంగా చేశారనే ఆరోపణలపై సమగ్ర నివేదికను కోరారు. ఆ తర్వాత ఇక విచారణ ఏమైందో, ఎంతవరకు వచ్చిందో, ఏం జరుగుతుందో తెలియదు.. అసలు విచారణ జరుగుతుందా లేదా తెలియదు.. సబ్ రిజిస్ట్రార్ స్థానంలో ఒక జూనియర్ అసిస్టెంట్ 21 అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినప్పటికీ, ఆ విషయాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించటం లేదని ప్రచారం జరుగుతోంది. అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జూనియర్ అసిస్టెంట్ కపిల్ పై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుండటం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇలా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్ట్రార్ లపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో సస్పెన్షన్ వేటు పడటం గమనార్హం. తాజాగా జూనియర్ అసిస్టెంట్ కపిల్ చేసిన 21 రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఆధారాలు అందుబాటులో ఉన్నప్పటికీ చర్యలకు ఆలస్యం అవుతుండటం చర్చనీయాంశమైంది. చర్యల నుంచి బయటపడేందుకు సదరు జూనియర్ అసిస్టెంట్ ప్రయత్నిస్తున్నాడని, అతను కూడా తనకేమి కాదని చెబుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. తనపై అధికారి స్థానంలో ఉండి ఓపెన్ గా అక్రమాలు చేసిన జూనియర్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేనా? వదిలేసేనా? అనే అంశంపై ప్రస్తుతం చర్చ నడుస్తుంది.


ఆఫీసర్ ఆన్ అక్రమాల డ్యూటీ

కాసుల కోసం జూనియర్ అసిస్టెంట్ బరితెగింపు

- సబ్ రిజిస్ట్రార్ సెలవులో ఉండగా ఉల్లంఘనలు
- 15 నాన్ లేఅవుట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్
- అదికూడా నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల నంబర్లతో..
- యజమాని ఎవరో తెలియకుండా రిజిస్ట్రేషన్
- మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల చోద్యం
- స్లాట్ బుకింగ్ లేకుండానూ ఐదు రిజిస్ట్రేషన్లు
- రాత్రి ఎనిమిది గంటల వరకు పని చేసిన ఆఫీస్

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



02

అక్షర దర్బార్
06 Nov 2025 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/19703

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. నడికూడ మండలంలోని చర్లపల్లి, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, చౌటుపర్తి, నడికూడ, ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాల్లో రూ.1.43 కోట్లు వ్యయంతో సీఆర్ఆర్ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టిన ఎస్సీ కాలనీల సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెంకటేశ్వర్లపల్లి ,నర్సింగాపూర్ రహదారిపై ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటేశ్వర్లపల్లి అంగన్వాడీ సెంటర్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి వర్గ అభివృద్ధి, ముఖ్యంగా ఎస్సీ కాలనీల మౌలిక వసతుల మెరుగుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు" అని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు.మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పరకాల డెయిరీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని రైతులు దళారులను నమ్మకూడదని సూచించారు. వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడికూడ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ

నడికూడ మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ సెంటర్లకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా సరఫరా అవుతున్న భోజన నాణ్యతపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు "పప్పు, సాంబార్, కూర" పేరుతో అందిస్తున్న ఆహారం వాస్తవానికి నీళ్లు కలిపిన పప్పులోనే నీళ్లు కలిపిన సాంబార్ రూపంలో ఉందని వారు ఆరోపిస్తున్నారు. అక్షర దర్బార్ పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గురువారం వెంకటేశ్వరపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ఆహారం నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అంగన్వాడీ ఆయమ్మను మందలించారు.

### అధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం

నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సక్కపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు జీరో విద్యుత్ మీటర్ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా, వారు అందుబాటులో లేకపోవడంతో అక్కడే ఉన్న ఎంపీడీఓ రామకృష్ణను పనుల పురోగతి గురించి ప్రశ్నించారు. పనులు సక్రమంగా సాగడం లేదని గుర్తించిన ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఎంపీడీఓ "తాను తాజాగా బాధ్యతలు స్వీకరించానని" చెప్పడంతో ఎమ్మెల్యే, "మీకు పదవి కొత్త కాదు కదా" అంటూ మందలించారు. ఇలాంటి నిర్లక్ష్యాలు ఇకపై జరగకూడదని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు.


అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులను పలకరిస్తున్న ఎమ్మెల్యే




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915